LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM
Visit Internet Edition @ www.zaminryot.com "e-mail : editor@zaminryot.com"

# జమీన్‌రైతు

D.R. UTTHAMA DAYS INN
డి.ఆర్. ఉత్తమలో విందుల పసందు
- ప్రతి సోమ, గురు, శనివారాల్లో వివిధ రకాల ఆహార రుచుల సమ్మేళనంతో బఫే డిన్నర్ - 7.30 నుంచి 10.30 గంటల వరకు కేవలం 99 రూపాయలకే.
- ప్రతిరోజూ వెజ్, నాన్‌వెజ్ ఐటమ్స్‌తో బఫే డిన్నర్ మరియు లంచ్.
- రాత్రి 11.30 గంటల తర్వాత మిడ్‌నైట్ బిర్యానీ, సాఫ్ట్‌డ్రింక్స్ మరియు ఐస్‌క్రీమ్‌తో - కేవలం 85 రూపాయలకే.
- ప్రతిరోజూ మధ్యాహ్నం 12.00 గంటల నుండి 3.00 గంటల వరకు వెజిటేరియన్ లంచ్ రూ.59లకే, నాన్ వెజిటేరియన్ లంచ్ రూ.74లకే కలదు

Ph : 317777 - 10 Lines; Cell : 98481 70080; 98490 04565

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు | సంపుటి : 72 | సంచిక : 15 | 13.4.2001 | శుక్రవారం | 12 పేజీలు | విడిప్రతి : రూ.2.00లు | జీవనప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

### ఆకలి చావులు, ఆత్మహత్యలు, అన్నార్తుల రోదనలు...

# ఇవేనా చంద్రబాబు సంస్కరణ ఫలాలు?

సిరిసిల్ల చేనేత కారుల సామూహిక ఆత్మహత్యలు రాష్ట్ర ప్రభుత్వ దివాళాకోరుతనాన్ని మరొకసారి లోకానికి వెల్లడి చేశాయి. ఒకరు కాదు, ఇద్దరు కాదు ఏకంగా యాభైమంది చేనేత కారులు నెల వ్యవధిలో తమ ప్రాణాలు బలి తీసుకున్నారు ఈ చిన్న పట్టణంలో. పెళ్లాం పిల్లలకు తిండి పెట్టలేక, వారి ఆకలి కేకలు వినలేక, తెచ్చిన అప్పులు తీర్చే దారి కానక, రేపు అన్న దాని మీద ఆశ నశించి, బ్రతుకుపై విరక్తి జనించి, చావే శరణ్యం అనుకున్న అభాగ్యులు వీరు. వీరి చావుకు కారణం కేవలం రాష్ట్ర ప్రభుత్వం. చేనేతకారులు తయారు చేసే వస్త్రాలను ఆప్కో సంస్థ కొనుగోలు చేస్తుంది. అయితే గత ఏడాది కాలంగా ఆప్కో యాజమాన్యం తాము కొన్న వస్త్రాలకు డబ్బు చెల్లించ లేదు. దానితో నూలు అప్పు తెచ్చి, కడుపు మాడ్చుకొని మగ్గం నేసిన చేనేత కారులు దిక్కులేని వారై పోయారు. ఎందరికో విజ్ఞప్తులు చేశారు. సాక్షాత్తు ముఖ్య మంత్రికి విన్నవించుకున్నారు; కన్పించిన ప్రతి అధికారిని వేడుకున్నారు. కాని వారి మొర విన్న వారే లేరు. విదేశాల నుంచి వ్యాపారులు వస్తే శిల్పారామంలో ప్లేట్ భోజనానికి 3000 రూపాయలు చెల్లించి మరీ విందులు, ఒక పూట నేల మీద తివాచి పరచడానికి 5 లక్షలు బాడుగ చెల్లించి మరీ విలాసాలు జర్పించే రాష్ట్ర ప్రభుత్వానికి చేనేతకారుల ఆకలి కేకలు విన్పడ లేదు. ఫలితం ఈ దారుణ మరణాలు.

50 మంది ప్రాణాలు మట్టిలో కల్సిపోయిన తర్వాత కాని ముఖ్యమంత్రి చంద్రబాబులో చలనం రాలేదు. యావత్ దేశం దృష్టి సిరిసిల్ల నగరంపై పడడంతో, సాక్షాత్తు ప్రధానమంత్రి వాజ్‌పాయి జోక్యం చేసుకుని నివేదిక కోరడంతో అప్పుడు కలదెల్సుకుని ఒకేసారి 27కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాడాయన. ఇదే పని ఒక నెల ముందుగా చేసివుంటే ఆ 50 మంది నిర్భాగ్య చేనేతకారుల ప్రాణాలు నిల్చి వుండేవి. వారి కుటుంబాలు వీధిన పడకుండా వుండేవి; వారి పిల్లలు దిక్కులేని అనాధలుగా మారివుండేవారు కారు.

హృదయం ద్రవించి పోయే పరిస్థితి ఇది. స్వర్ణాంధ్ర ప్రదేశ్ గురించి, ఎలక్ట్రానిక్ గవర్నమెంట్ గురించి, బిల్‌క్లింటన్ పర్యటనల గురించి, బిల్‌గేట్స్ ప్రశంసల గురించి చాటింపు వేసుకునే రాష్ట్రంలో పరిపాలన ఎంత ఘోరంగా వుందో, పాలకులు ఎంత క్రూరంగా వ్యవహరిస్తున్నారో తెలిపే ప్రత్యక్ష నిదర్శనం ఇది. ప్రపంచ బ్యాంక్ నుంచి తెచ్చే వేల కోట్ల రూపాయల అప్పులు, ప్రజల ముక్కు పిండి

కొరవ 12వ పేజీలో

NO DONATIONS
శ్రీనిధి హై-టెక్ స్కూల్
ENGLISH MEDIUM
వేదాయపాళెం, పినాకిని బ్యాంక్ మిద్దెపైన, నెల్లూరు
PLAY CLASS to Vth CLASS
అడ్మిషన్లు ప్రారంభమైనవి. క్లాసులు ప్రారంభం: 1.6.2001
చిన్నారి బాలలకు నవీన విజ్ఞానమంతా చేరువకావాలని మా ఆకాంక్ష
వివరాలకు : ప్రిన్సిపాల్ : కె. రవిచంద్రారెడ్డి, B.Tech., Ph: 343974; 343975
School Van - Bus available

VR
CHILDREN'S ACADEMY
V.R. HIGH SCHOOL CAMPUS, NELLORE - 524 001.
An Institution with an Intuition ..
.. to bring up the children for a better tomorrow



